విజయోత్సాహం

సీనియర్స్ : రాయలసీమ రాకర్స్ జోష్

జూనియర్స్ : హైదరాబాద్ హీరోస్ ఉల్లాసం

దంచికొట్టిన రాకర్స్.. దుమ్మురేపిన హీరోస్..

ముగిసిన 'ఈఎన్ఎల్' రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీ

ఈనాడు క్రీడలు

విజయవాడ క్రీడలు, ప్రత్రికాపాడు, ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆద్యంతం ఉత్కంఠగా సాగిన ఈనాడు స్పోర్ట్స్ లీగ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి. గుంటూరు జిల్లా నంబూరులోని ఎమ్మెస్కే అంతర్జాతీయ క్రికెట్ అకాడమీ మైదానంలో గురువారం జరిగిన జూనియర్స్, సీనియర్స్ విభాగాల తుది పోరులో ఆయా జట్టు నువ్వా నేనా అన్నట్టుగా ఆడాయి. సీనియర్స్ విభాగంలో రాయలసీమ రాకర్స్ జట్టు, జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ జట్టు తమ ఆటతీరుతో దుమ్మురేపాయి.

EENADU SPORTS LEAGUE 2024

ఈఎన్ఎల్‌లో క్రికెట్ టోర్నీ ఇలా..

- సీనియర్, జూనియర్స్ విభాగాల్లో పాల్గొన్న జట్లు: 471
- ఆయా జట్ల తరఫున పాల్గొన్న క్రీడాకారులు: 7,155 మంది

సీనియర్స్ — **32 పరుగుల అధిక్యంతో రాయలసీమ రాకర్స్ విజయం**

సీనియర్స్ విభాగం ఫైనల్‌లో రాయలసీమ రాకర్స్ (నీరూ డిగ్రీ కళాశాల, తిరుపతి) జట్టు 32 పరుగుల అధిక్యంతో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ వివేకానంద డిగ్రీ కళాశాల, సికింద్రాబాద్) జట్టుపై గెలుపొందింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది. జట్టులో చరణ్‌జిత్ (55 నాటౌట్, 33 బంతులు; 1-6, 8-4), జనిన్ (24 పరుగులు, 36 బంతులు; 3-4) రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ సమన్ (4/24) మెరిశాడు. బదులుగా 159 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు 18.4 ఓవర్లలో 127 పరుగులకే ఆలౌట్ (తొమ్మిది వికెట్లు, ఒక బ్యాటర్ రిటైర్డ్ హర్ట్) అయ్యాయి. జట్టులో సాకేత్ (25 పరుగులు, 32 బంతులు; 1-6, 1-4), ఆర్యన్ (24 పరుగులు, 20 బంతులు; 1-4), పి అరవింద్ (18 పరుగులు, 11 బంతులు; 4-4)రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ ప్రణవ్‌రెడ్డి తన బైస్ అండ్ లెగ్ బౌలింగ్‌తో (4/24) మెరిశాడు. ఈ మ్యాచ్‌లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా ప్రణవ్‌రెడ్డి (రాయలసీమ రాకర్స్) ఎంపికయ్యాడు.

జూనియర్స్ — **8 వికెట్ల తేడాతో హైదరాబాద్ హీరోస్ జయభేరి**

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీఅరబిందో కళాశాల, హైదరాబాద్) జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో రాయలసీమ రాకర్స్ (బిఎడ్ కడపపాయ) జట్టుపై గెలుపొందింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన రాయలసీమ రాకర్స్ జట్టు 13.1 ఓవర్లలో 67 పరుగులకే ఆలౌటైంది. జట్టులో రియాజ్ (17 పరుగులు; 17 బంతులు; 2-4) రాణించగా.. ప్రత్యర్థి బౌలర్లు యస్సీర్ (3/4), అబినందన్ (3/15), ప్రేమ్ (2/16) మెరిశారు. బదులుగా 68 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు 6.1 ఓవర్లలో రెండు వికెట్లను కోల్పోయి లక్ష్యాన్ని చేధించింది. జట్టులో ఆదిత్య (30 నాటౌట్, 20 బంతులు; 6-4), యస్సీర్ (22 నాటౌట్, 7 బంతులు; 2-6, 2-4)రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ చక్ర (1/27) మెరిశాడు. ఈ మ్యాచ్‌లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా యస్సీర్ (హైదరాబాద్ హీరోస్) ఎంపికయ్యాడు.

మ్యాన్ ఆఫ్ ది సిరీస్: చరణ్‌జిత్ (రాయలసీమ రాకర్స్)

అత్యుత్తమ బౌలర్: బాబాజీ (రాయలసీమ రాకర్స్)

అత్యుత్తమ బ్యాట్స్‌మెన్: సాకేతేర్డె (హైదరాబాద్ హీరోస్)

మ్యాన్ ఆఫ్ ది సిరీస్: యస్సీర్ (హైదరాబాద్ హీరోస్)

అత్యుత్తమ బౌలర్: హరి శంకర్ (రాయలసీమ రాకర్స్)

అత్యుత్తమ బ్యాట్స్‌మెన్: సాయిచరణ్ (హైదరాబాద్ హీరోస్)

మీలో నుంచి భారత్ జట్టుకు ఆడాలి

మీలో నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు భారత్ జట్టుకు ఆడాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈగల్ విభాగం ఐజీ రవి కృష్ణ పేర్కొన్నారు. ఈఎన్ఎల్ ముగింపు వేడుకలో ఆయన మాట్లాడుతూ.. 'యువత పెడదారి పట్టకుండా క్రీడలు ఎంతో దోహదం చేస్తాయి. క్రీడల్లో మీరంతా రాణించాలి. మాదకద్రవ్యాల బారిన ఎవరూ పడకుండా ఉండాలనేదే ఈగల్ లక్ష్యం. మాదకద్రవ్యాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారమివ్వాలని' ఆయన కోరారు.

క్విజ్ పోటీలు పెట్టి... విజేతలకు బహుమతులు

తాను చిన్నతనంలో ఏలూరువాడలోని పేడబ్బయ్యీ మైదానం లోకి వెళ్లి క్రికెట్ ఆడేవాణ్ణి అని రమేష్ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు గుర్తు చేసుకున్నారు. పోటీల్లో పాల్గొన్న క్రికెటర్లకు క్రికెట్‌కు సంబంధించి చిన్న క్విజ్ నిర్వహించి ప్రశ్నలు అడిగాడు. అందులో విజేతలుగా నిలిచిన వారికి తన సొంత సొమ్ముతో నగదు బహుమతులు అందజేశారు.

ప్రసంగిస్తున్న ఈగల్ విభాగం ఐజీ రవికృష్ణ. వేదికపై గుంటూరు యూనిట్ ఇన్‌ఛార్జి కె.వెంకటేశ్వర్లు, శాప్ ఎండీ గిరిషా, రమేష్ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ రమేష్‌బాబు, ఈనాడు ఏపీ బ్యూరో ఇన్‌ఛార్జి కనపర్తి శ్రీనివాసరావు

ఈనాడు కృషి అభినందనీయం: శాప్ ఎండీ గిరిషా

- యువతను క్రీడల్లో ప్రోత్సహిస్తున్న 'ఈనాడు' సంస్థ కృషి అభినందనీయం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఐదో వేల క్రీడా విధానాన్ని తీసుకొన్నాం. ఒలింపిక్స్‌లో పసిడి పతకం సాధించిన వారికి రూ.కోటి నగదు నజరానాగా ప్రకటించాం. క్రికెట్‌లో రంజీ ఆడినవారికి కూడా నగదు పారితోషికం ఉంది. ఇడుపులపాయలోని ఐఐఐటీ కళాశాల జట్టుకు గడ్డిన క్రికెట్ కిట్టు లేదంటూ "ఈనాడు" ప్రతినిధులు శాప్ ఎండీ పీఎస్ గిరిషా దృష్టికి తీసుకెళ్గగా... ఆయన అప్పుడికప్పుడు స్పందించి రూ.లక్ష విలువైన క్రికెట్ కిట్ మంజూరు చేశారు. కార్యాలయానికి పిలిపించి గంట వ్యవధిలోనే కిట్ అందజేశారు. ● గిరిషా ప్రకటన చూసి జూనియర్స్ విజేతైన హైదరాబాద్ హీరోస్ జట్టులోని ఓ ఆటగాడు తన ఖరీదైన బ్యాట్‌ను రన్నర్స్ జట్టులోని వారికి ఇచ్చేశాడు. మరో కిట్ పంపిస్తానని హామీ ఇచ్చి స్నేహహస్తం అందించాడు. ● అతిథులు విజేతలకు ట్రోఫీలు, వ్యక్తిగత పతకాలు, నగదు చెక్కులను అందించారు. కార్యక్రమంలో ఈనాడు ఏపీ బ్యూరో ఇన్‌ఛార్జి కనపర్తి శ్రీనివాసరావు, ఈనాడు గుంటూరు యూనిట్ ఇన్‌ఛార్జి కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అమ్మో.. అల్లూరు రోడ్డు

గత ప్రభుత్వం కొడవళ్లూరు- అల్లూరు రహదారిని పట్టించుకోక పోవడంతో అధ్వానంగా తయారైంది. 15కి.మీ. పొడవున్న రహదారి అడుగడుగునా గుంతలతో దర్శనమిస్తోంది. కొడవళ్లూరు నుంచి మోపూరు వరకు దారుణంగా ఉంది. బీరంగుంట పైడేరు వాగు వంతెన ఆనవే ఇరుకు. ఇక్కడ పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారిని బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు. -ఈనాడు, నెల్లూరు

పాఠశాల విద్య మంచికే మార్పులు

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి గుణాత్మక విద్య అందించాలనే లక్ష్యంతో సంస్కరణలు చేపట్టినట్లు పాఠశాల విద్య డైరెక్టర్ విజయ రామరాజు తెలిపారు. '117 జీవో ఉపసంహరణ.. అనంతర పరిణామాలు' అనే అంశంపై ప్రకాశం జిల్లా ఒంగోలులో గురువారం కార్యశాల నిర్వహించారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాల కలెక్టర్లు తమీమ్ అన్సారియా, ఒ.ఆనంద్ పర్యవేక్షించారు. రెండు జిల్లాల నుంచి ఎంఈవోలు, కస్టర్ హెచ్‌ఎంలు మొత్తం 450 మంది పాల్గొన్నారు. నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ, మార్కాపురం, కందుకూరు సబ్ కలెక్టర్లు వెంకట త్రివినాగ్, శ్రీప్రజ, ఆర్డీవో లింగేశ్వరరెడ్డి, ప్రకాశం, నెల్లూరు డీఈవోలు ఎ.కిరణ్ కుమార్, బాలాజీ, ఉప విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు.

ఇవీ మార్గదర్శకాలు. చర్యలు: కార్యశాలలో పాఠశాల విద్య జలోపేతానికి చేపట్టనున్న చర్యలు, చేయబోయే మార్పులపై ముఖ్య అతిథిగా హాజరైన విజయ రామరాజు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇవీ ఆ వివరాలు.. ● గత ప్రభుత్వం జీవో 117 జారీ చేసింది. ఆ ప్రకారం ఉన్నత పాఠశాలల్లో 3, 4, 5 తరగతులు విలీనమయ్యాయి. ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి, రెండు తరగతులే మిగిలాయి. తద్వారా బడి మానేసిన పిల్లల సంఖ్య పెరిగింది. ● తిరిగి పాఠశాల విద్య బలోపేతానికి పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపడ్తాం. పాత ఉత్తర్వులను ఉపసంహరించి కొత్త మార్గదర్శకాలు జారీ చేస్తున్నాం. ● కొత్త మార్గదర్శకాల మేరకు ప్రతి పంచాయతీలో 60 మందికి పైగా విద్యార్థులున్న ప్రాథమిక బడులు అదనపు పాఠశాలలుగా మారతాయి. తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటారు. ●

సదస్సులో నెల్లూరు జిల్లా కలెక్టరు ఆనంద్, కమిషనర్ సూర్యతేజ, కందుకూరు సబ్ కలెక్టరు శ్రీప్రజ

ప్రాథమికోన్నత వాటిల్లో 6, 7, 8 తరగతుల విద్యార్థులు 60 మందికి పైన ఉంది, మౌలిక వసతులుంటే ఉన్నత, 30 కన్నా తక్కువ ఉంటే ప్రాథమిక పాఠశాలలుగా మారుస్తాం. ● దూరంగా ఉన్న ప్రాథమిక బడుల్లో 60 లోపు పిల్లలుంటే ఒకటి నుంచి ఆయిదు వరకు జేసీఎస్ ప్రైమరీగా, 1, 2 తరగతులున్నచోట పాండేషన్ స్కూల్‌గా ఉంటాయి. ● ఆంగన్‌వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేసి ఫీఎల్, ఫీఎల్ తరగతులుగా చేరుస్తాం. ● విద్యార్థుల సంఖ్య ఆధారంగా క్లస్టర్, మండల, జిల్లా స్థాయిల్లో కమిటీల ద్వారా ఈ ప్రక్రియ చేపడతాం.

ఎస్సీలకు రుణాలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘం ఆధ్వర్యంలో ఎస్సీల ఆర్థికంగా స్థిరపడేందుకు పలు సెక్టార్లకు రుణసదుపాయం కల్పించనున్నట్లు కలెక్టర్ ఆనంద్ ప్రకటనలో పేర్కొన్నారు. ట్రాన్స్‌పోర్ట్ సెక్టార్, పశుసంవర్ధక, ఐఎస్‌బీ, అగ్రికల్చర్ సెక్టార్‌లకు జిల్లా వ్యాప్తంగా 1134 మంది లబ్ధిదారులకు రూ.3,848.70 లక్షలు అందిస్తామని వివరించారు. అర్హులైన వారు ఆధార్, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, రేషన్ కార్డు సిద్ధంగా ఉంచుకోవాలని.. త్వరలో వెబ్‌సైట్ విడుదల కానుందని ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 21 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల లోపు వారు అర్హులని తెలిపారు.

తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారం

బైనా వెంకటేశ్వర్లును సత్కరిస్తున్న సంఘ సభ్యులు

ముత్తుకూరు, న్యూస్‌టుడే: తెలుగు సాహితీ లోకంలో వివిధ ప్రక్రియల్లో ప్రతిభను కనబరిచిన బఱిజపేటేనికి చెందిన కవి, సినీ గేయ రచయిత బైనా వెంకటేశ్వర్లు 'తెలుగు కీర్తి' జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. శ్రీత్రీ కళా వేదిక, ప్రపంచ రచయితల పోరం, ప్రపంచ కవిత్వ ఆకాడమీ, టీఎఎఫ్‌ఎఐ ఇంక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్తంగా విజయవాడలో జాతీయ స్థాయి ఆచార్యుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సాహిత్యంలో ప్రతిభ కనబరిచిన కవులకు, రచయితలకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో జోయా మాలతి, కార్యక్రమ నిర్వాహకులు కవి, సినీ గేయ రచయిత, ప్రపంచ కవిత్వ ఆకాడమీ, టీఎఎఫ్‌ఎఐ ఇంక్ ఆఫ్ రికార్డ్స్ ఛైర్మన్ డా. ఎం.ఎస్.నాయుడు, ఇంటర్ నేషనల్ ఫ్రెండ్ షిప్ ఫౌండేషన